జాబ్ మేళాలో 31 మంది ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమంలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 31 మంది ఎంపికయ్యారు. లక్సోన్స్ బేబీ వరల్డ్‌లో 13, జస్ట్ డయల్‌లో 1, ఎస్‌బిఐ కార్డ్స్‌లో 13, జెప్టో 4 వెరసి మొత్తం 31 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్‌కుమార్ తెలిపారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.

ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు

పొంచి ఉన్న తుపాను ముప్పు

- 24కు వాయుగుండంగా, 26కు తుపానుగా మారే అవకాశం
- పంట చేతికి వచ్చే సమయంలో మరోసారి ప్రకృతి విపత్తు
- వరి పంటకు నష్టం తప్పదని రైతుల ఆందోళన

ప్రజాశక్తి - రాజోలు, రామచంద్రపురం

వాతావరణంలో మార్పులు మరో అల్పపీడనం అంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో రైతుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ముఖ్యంగా వరి రైతులు ముమ్మరంగా మాసూళ్లు చేస్తున్నారు. చాలా వరకు ధాన్యం కల్లాల్లోనే ఉన్నది.ఇటీవల మొంథా తుపాను దెబ్బకు వరి రైతులు నష్టపోయారు. దిగుబడి తగ్గిపోవడంతో పాటు చేలు తెగుళ్ల బారిన పడ్డాయి. ఇప్పుడు వాతావరణంలో మారిన పరిస్థితులతో కూలీల రేట్లు, వరి కోత యంత్రాల కిరాయి భారీగా పెంచేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వర్షాలు కురిస్తే కోలుకోలేని దెబ్బ తగులుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో కోనసీమలో 1,61,000 ఎకరాల్లో సాగు చేశారు.గత నెలలో సంభవించిన 'మొంథా' తుపాను నష్టం నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతుండగా.. బంగాళాఖాతంలో మరో తుపాను ఏర్పడుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వరి రైతులు బెంబేలెత్తిపోతున్నారు..వాతావరణ శాఖ సమాచారం మేరకు 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుంది. 24వ తేదీకల్లా వాయుగుండంగా మారుతుంది. తదుపరి 48 గంటల్లో తుపానుగా బలపడి ఏపి తీరంవైపుగా రానున్నది. దీని ప్రభావంతో 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు తెలంగాణ రాయలసీమ, దక్షిణ కోస్తాలో, తర్వాత ఉత్తరకోస్తాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. తుపానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) సూచించిన 'సెన్యార్'గా నామకరణం చేయనున్నారు. మరో వారం రోజుల్లో ఉత్తర కోస్తాలో వర్షాలు కురిసే అవకాశం వుండడంతో వరి రైతులు అప్రమత్తంగావుండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

మొంథా తుపానుతో దిగుబడిపై ప్రభావం

గతనెల చివరి వారంలో వచ్చిన మొంథా తుఫాన్ సార్వా సాగు నష్టమే చేకూర్చింది. జిల్లాలో దాదాపుగా 70 వేల ఎకరాలకు నష్టం చేకూరింది. మిగిలిన సాగులో కొంత సాగుకు తెగుళ్ళు వచ్చేలా చేసింది. ఎండు పొడ తెగుళ్ళ వల్ల పంటచేలు రూపు మారి దిగుబడి పడిపోయింది. వర్షపు నీరు చేల్లో అధికంగా చేరి మాసూళ్ళ ఆలస్యానికి కారణమైంది. కోత కోసిన వారంలో ధాన్యం గింజలకు అణాకం ఏర్పడింది. దీనివల్ల దిగుబడి బాగా తగ్గిపోతుంది. ఇప్పుడు మరోసారి వర్షాలు పడితే మిగిలిన సాగుకు భారీ నష్టం తప్పదు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.61 లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టగా.. రామచంద్రపురం డివిజన్‌లోని రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో వరికోతలు ప్రారంభమయ్యాయి. అమలాపురం డివిజన్‌లో అక్కడక్కడ స్వల్పంగా రైతులు వరి కోతలు పూర్తి చేసి మాసూళ్లు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో మాత్రమే మాసూళ్లు పూర్తికాగా.. కొన్ని చోట్ల పంట పనల మీద ఉంది. పంటచేతికొచ్చే దశలో వాతావరణం మేఘావృతం కావడంతో రైతులు హడావుడిగా కట్టేతకట్టి గట్టుమీదకు తెస్తున్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు కోతలు నిలుపుదల చేశారు. ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా రైతులు ముంపును తట్టుకునే స్వర్ణ రకం (ఎంటియూ 7029)ను సాగు చేయడం ఆనవాయితీ. సుమారు 50 శాతానికి పైగా స్వర్ణ రకం వరి వంగడాన్నే పెట్టారు. కోతకు వచ్చిన వరిచేలు ప్రస్తుతం వీస్తున్న గాలులకు పూర్తిగా నేలమట్టమవుతున్నాయి. బలమైన గాలుల కారణంగా నేలవాలిన వరిచేలు కోతలు కోయడానికి, కట్టేతకు ఎకరాకు మరో అయిదువరకు కూలీలు అదనంగా కావాల్సి రావడంతో.. మాసూళ్లకు తమపై మరింత భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చివర వరకూ గండమే

ఈ ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. సాధారణంగా ఖరీఫ్ సీజన్ పూర్తిగా వర్షాధారిత పంట. ఈ సీజన్‌లో వేసే వంగడాలకు వర్షం.. శీతల వాతావరణం ఉండాలి. అయితే వరినాట్లు వేసిన తర్వాత ఆగస్టు నుంచి నవంబరు వరకు వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యాయి.

30 శాతం పంట పొలాల్లోనే

గత పది రోజుల నుంచి వాతావరణం అనుకూలించడంతో వరి కోతలు ప్రారంభించారు.ఇప్పటికే 70 శాతం వరకు వరి కోతలు పూర్తయ్యాయి. మరో 30 శాతం పంట పొలాల్లోనే ఉంది. ప్రస్తుతం రైతులు మాసూలు చేసుకున్న ధాన్యాన్ని ఎండబెట్టుకుంటూ ఆరబెడుతూ ఉన్నారు. ఈ నేపథ్యంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందన్న వార్తలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మరో 10 రోజులపాటు వాతావరణం బాగుంటే పనులు పూర్తవుతాయని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. వీలైనంత త్వరగా వరి కోతలు పూర్తి చేసి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

మామిడికుదురు మండలం నగరంలో ధాన్యాన్ని ట్రాక్టర్లపై తరలిస్తున్న రైతులు(ఇన్‌సెట్)లో వేగాయమ్మపేటలో యంత్రంతో వరికోత

పంట చేతికి వచ్చే వరకూ గండమే

అల్పపీడన ప్రభావం ఎక్కువగా ఉంటే పండిన వరిపైరు నేలపై పడిపోతుంది. పంట చేతికి వచ్చేవరకు గండంగా ఉంటుంది. తుపాను ప్రతి వైపరీత్యాల నుంచి బయట పడేలా ముందస్తుగానే కాలువల్లో సాగునీరు విడుదల చేస్తే రైతులకు బాగుంటుంది. పంటలు మరో పదిహేనురోజుల్లో చేతికి వస్తున్న తరుణంలో మళ్లీ తుపాను హెచ్చరికలతో భయమేస్తోంది. ప్రస్తుతం వరి పంట కోయలేం. పొలంలో ఉంచలేని పరిస్థితి నెలకొంది.

- బుంగ సత్యనారాయణ,కౌలు రైతు ,బి.సావరం

జిల్లాలో 108 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన

ప్రజాశక్తి - అమలాపురం

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణకు సంబంధించి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నూతనంగా 108 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించినట్లు జెసి టి.నిషాంతి ప్రజాప్రతినిధులకు తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ అంశాలపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 1200 ఓటర్లు పైబడినచోట నూతన పోలింగ్ కేంద్రాన్ని ప్రతిపాదించడం జరిగిందని ప్రజా ప్రతినిధులకు తెలియజేశారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 1,644 ఉన్నాయని వీటికి అదనంగా ఓటర్ల పరిమితిని, రేషనలైజేషన్ అంశాలను దృష్టిలో ఉంచుకొని 108 ప్రతిపాదించడం జరిగిందన్నారు. నూతనంగా రామచంద్రపురం నియోజకవర్గంలో 8 పోలింగ్ కేంద్రాలు, ముమ్మిడివరం నియోజక వర్గంలో 39, అమలాపురం (ఎస్‌సి) నియోజకవర్గంలో 23, రాజోలు (ఎస్‌సి) నియోజకవర్గంలో 5, గన్నవరం (ఎస్‌సి) నియోజకవర్గంలో 2, కొత్తపేట నియోజక వర్గంలో 15, మండపేట నియోజకవర్గంలో 16 ప్రతిపాదించినట్లు తెలిపారు. వీటితో కలిపి మొత్తం 1,752 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రోల్ మ్యాపింగ్ 38 శాతం పూర్తయిందన్నారు. ఫారం 6,7, 8 క్లెయిమ్స్ డిస్పోజల్ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డి నాగేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ తరపున దూరి రాజేష్, తదిత రులు పాల్గొన్నారు.

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న జెసి

రాజ్యాంగ విలువలను పరిరక్షించాలి

ప్రజాశక్తి - రాజోలు

రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని దళిత చైతన్య వేదిక నాయకులన్నారు. రాజోలులో పిడిఎం రాష్ట్ర నాయకులు దీపాటి శివప్రసాద్ ఆధ్వర్యంలో దళిత చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అమలాపురంలో ఈ నెల 26న జరిగే రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమ కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు తరలి వెళ్లాలని నిర్ణయించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, శ్రీదేవి దంపతులు పూలమాలలేసి నివాళులర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మందపాటి మధు, మట్టా సురేష్, విప్పర్తి సాయిబాబు, మట్టా ఏడుకొండలు, చుట్టుగుళ్ళ సత్యనారాయణ, రవి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ సభను జయప్రదానికి పిలుపు

ఉప్పలగుప్తం: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26న అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో ఆర్‌పిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు డిబి లోక్ కోరారు. పలు గ్రామాలలో శనివారం లోక్ ఆర్‌పిఐ బృందం పర్యటించింది. రాజ్యాంగ దినోత్సవ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ సభకు అంబేద్కరీయులు, అంబేద్కర్ అభిమానులు అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, అన్ని యూనియన్ల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలన్నారు. ఆయన వెంట దళిత నాయకులు తాళ్ల రవి, పండు రాజేష్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగాలని తహశీల్దార్ జి. శ్రీనివాస్ అన్నారు. శనివారం అంగర గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిటి కె.జానకి రామయ్య, కపిలేశ్వరపురం, విఆర్‌ఒ, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

జెడ్‌పిటిసి సంపదరావుకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

కాలికిగాయమై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు ను శనివారం పలువురు వైసిపి నాయకులు పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి నాయకుడు కుంచే రమణారావు, వైసిపి నాయకులు కుడుపూడి భరత్,పినిపే జయరాజ్, శాంతి భూషణ్, నక్కా సంపత్ కుమార్,నేలపూడి సుగంధ కుమార్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను,గంటా లక్ష్మీప్రసాద్ తదితరులు ఉన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ శనివారం పశువైద్య శిబిరం ఏర్పాటుచేశారు ఈ శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ గుబ్బల దుర్గ నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కొమ్మ వెంకటరావు హాజరయ్యారు. కార్యక్రమంలో సహాయ సంచాల కులు డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ముమ్మిడివరం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిడిపిఒ ఎం.నిహారిక అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, అలర్ట్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అలర్ట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన సిడిపిఒ నిహారిక మాట్లాడుతూ రాజ్యాంగంలో బాలలకు అనేక ప్రత్యేక చట్టాలను రూపొందించారని అన్నారు. వాటి పరిరక్షణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. మరో అతిథి ఎంపిడిఒ జెఎల్‌ఎన్.దీక్షితులు మాట్లాడుతూ బాలలను హక్కులు సక్రమంగా అమలైనప్పుడే, వారి జీవితాల్లో పురోగతి సాకారమౌతుందన్నారు. ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ మాట్లాడుతూ పోక్సో చట్టం, చైల్డ్ లైన్ 1098, బాల్య వివాహ నిరోధక చట్టం వంటి చట్టాలపై వివరిస్తు సోషల్ మీడియా ద్వారా పరిచయ వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహారించాలని సూచించారు. అలర్ట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ సంస్థ వంద రోజులు కార్యాచరణ ద్వారా బాల్యవివాహాలు, బాల కార్మిక నిర్మూలన, బాలల అక్రమ రవాణా వంటి అభివద్ధి నిరోధక కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం వ్యాస రచన, వక్తృత్వం పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్ వైజర్స్, అలర్ట్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె.వెంకటేశ్వరరావు, కమ్యూనిటీ వర్కర్స్, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ ఎం.నిహారిక

మాతృభాషతో పాటు ఆంగ్లం నేర్చుకోవాలి

ప్రజాశక్తి - రావులపాలెం

విద్యార్థులు మాతృభాషతో పాటు ఆంగ్లం తప్పనిసరిగా నేర్చుకోవాలని అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని వ్యాపారవేత్త చిన్నం తేజారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి రావులపాడు హైస్కూల్‌లో హెచ్‌ఎం మధుసూదన రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో చిన్నం తేజారెడ్డి, ఎంఇఒ బైర్రాజు శ్రీనివాసరాజు, సర్పంచ్ మట్టా సత్యదేవి బాబ్జీ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. తొలుత ఎం.వీరరాఘవరెడ్డి సహకారంతో 180 మంది విద్యార్థులకు ఐడెంట్ కార్డులు తేజారెడ్డి అందజేశారు. హైస్కూల్ విద్యార్థులు అవసరాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరించారు. అలాగే పవన్ రెడీ మేడ్ మూర్తి, జనసేన కార్యకర్తలు వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేశారు. అలాగే వెంకట రమణ హోమ్ నీడ్స్ అధినేత రమణ ఇనుప బీరువాను పాఠశాల అవసరాలకు బహూకరించారు. జిల్లా స్థాయిలో జిఎస్‌టిపై రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో, క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు పెచ్చేటి చిన్నారావు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఆశ కిషోర్, మాజీ సర్పంచ్ నెక్కంటి వెంకన్న, వార్డు సభ్యులు నాగార్జున, ఉపాధ్యాయులు పివి.గిరి, సునీత, జ్యోతి బసు, కెవి.శేఖర్, సత్యవతి, వీరవేణి, మేరీ జోన్స్, వసుందర, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న తేజారెడ్డి, ఎంఇఒ

కోటి సంతకాల సేకరణలో వైసిపి శ్రేణులు

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిలిపివేయాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

పేద విద్యార్థులకు వైద్యం, విద్య అందించాలనే సదాశయంతో నిర్మించినటువంటి వైద్య కళాశాలలు ప్రయివేటీకరణను ఆపాలంటూ వైసిపి మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో వైసిపి కోటి సంతకాల సేకరణలో భాగంగా శనివారం విద్యార్థులు సంతకాలు చేశారు. రీజనల్ కో ఆర్డినేటర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో కలిసి విద్యా సంస్థల విద్యార్థుల నుంచి కోటి సంతకాలు కార్యక్రమం చేపట్టారు. పుల్లేటికుర్రు కళాశాల, మాచవరం ఎస్‌ఎన్‌ఎం కళాశాల, గంగలకురు హైస్కూళ్లలో సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యదర్శులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్, గృహ సారథులు, నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం సర్వారాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలంలో ఫ్లడ్ లైట్లతో వాలీబాల్ కోర్టు ప్రారంభమైంది. ఈ వాలీబాల్ కోర్టును మాజీ ఎంపిపి కాదా వెంకట రాంబాబు, ఎపిఎన్‌జిజిఒ మండపేట యూనియన్ అధ్యక్షులు జిత్తుగ మల్లికార్జునుడు, తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఇటి వి.రవికుమార్, ప్లేయర్లు సాయి, భీమరాజు, రఘు, రాయుడు నాగేంద్ర కుమార్, బంగారయ్యలు మాట్లాడుతూ ఫ్లడ్ కోర్టు ఏర్పాటుకు గన్నమని మురళీకృష్ణ రూ.27 వేలు, ఇసుక ర్యాంపు నుంచి రూ.13 వేలు, పాస్టర్ యేసు రత్నం రూ.8 వేలు, హిందీ ఉపాధ్యాయుడు జె.మల్లికార్జునుడు, కె. సురేష్, డాక్టర్ భద్రరావు, తదితరులు రూ.20 వేల సాయం అందజేసినట్లు తెలిపారు. అలాగే కోర్టులో ఏర్పాటు చేసిన ఐరన్ పోల్స్ ఏర్పాటుకు బాక్సింగ్ సుబ్బు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కొప్పిశెట్టి సతీష్, కె.సురేష్, గుత్తుల శివకుమార్, హిందీ ఉపాధ్యాయుడు రామరాజు, శీలం కోటేశ్వరరావు, తదితరులు, పాల్గొని వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న మాజీ ఎంపిపి రాంబాబు, తదితరులు

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - అంబాజీపేట

ఉపాధి హామీ చట్టం ద్వారా కోరిన ప్రతీ వేతన కార్మికునికి పని కల్పించి వారి కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ పి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు అంబాజీపేట మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిడిఒ బి.మమత ఆధ్వర్యంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీపై కో-ఆర్డినేషన్ సమావేశం శనివారం జరిగింది. ఎంపిడిఒ మాట్లాడుతూ 2024-2025 ఆర్థిక సంవత్సరంలో మండల పరిధిలో 1216 పనులకు వేతనాల ద్వారా రూ 9,14,52,086 చెల్లించగా మెటీరియల్ రూపంలో రూ.3,05,24,499 ఖర్చు అయిందన్నారు. మొత్తం రూ.12,19,76,585కు షెడ్యూల్ ప్రకారం సోమవారం నుంచి సామాజిక తనిఖీ గ్రామాలలో జరుగుతుందన్నారు. సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ కె.శ్రీనివాస్, మండల ఇంజినీరింగ్ అధికారి సిహెచ్.రవి, డిఆర్‌పి సీమరాజు, ఏడుకొండలు, పద్మావతి, ఎపిఒ ఎఎస్‌వి.శ్రీకృష్ణ, సచివాలయం, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్టేట్ రీసోర్సు పర్సన్, ఎంపిడిఒ

300 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత అధ్యక్షతన ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అలాగే చత్వారం, తలనొప్పి, దూర దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి తగు సూచనలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి కొంతమందికి కళ్ళజోళ్లు ఉచితంగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరంలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మాల మహానాడు మండల కన్వీనర్ కొంకి వెంకట బాబ్జి ఆధ్వర్యంలో శనివారం ఎన్.కొత్తపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటాన్ని సర్పంచ్ కుంచే చిట్టి కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమన్న అంబేద్కర్ ఆలోచన విధానంతో విద్యార్థులు పట్టుదలతో చదివి విద్యలో ఉన్నతులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కుంచే చిన్ని, కొంకి బాలకృష్ణ, గోసంగి శ్రీను, నేరేడుమిల్లి సత్తిబాబు,యాళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

పాతకోటలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలోని పాతకోట గ్రామంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం జరిగి తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామస్తుడు గంగు మల్ల ధర్మయ్యకి చెందిన ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. దీంతో ఇంట్లోనే సామగ్రాంతా కాలి బూడిదైంది. రామచంద్రపురం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు. కె.గంగవరం రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.



ఎంఎల్‌సి పేరాబత్తులకు వినతి పత్రం అందిస్తున్న సిఆర్‌పిలు

సిఆర్‌పిల బదిలీకి కృషి

ప్రజాశక్తి - మామిడికుదురు

విద్యాశాఖలో సిఆర్‌పిల బదిలీ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సానుకూల నిర్ణయం కోసం కృషి చేస్తానని ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ భరోసా కల్పించారు. మామిడికుదురు లో పిఎసిఎస్ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్ స్వగృహం వద్ద శనివారం మండల విద్యాశాఖలో పనిచేస్తున్న సిఆర్‌పిల బదిలీల విషయమై వినతిపత్రాన్ని ఎంఎల్‌సికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు, కూటమి నేతలు వర్ధినేనీ బాబ్జీ, అప్పారి వెంకటేశ్వరరావు, సాపే ఏకాదశి, నామన వేంకటేశ్వరరావు, కాట్రేనీ పాడు నాగేంద్ర, కంచి రమణ, కంచి రాఘవేంద్ర, రుద్రా ప్రసాద్, నయినాల బాబులు తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఛైర్‌పర్సన్ తదితరులు

ఎఎంసి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎఎంసి నాలుగో సర్వ సభ్య సమావేశం ఛైర్‌పర్సన్ అధికారి జయ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఎఎంసి కార్యాలయానికి నూతన భవనం ఆమోదం గురించి ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు కృషి చేస్తున్న విషయాన్ని తెలియజేశారు. వైస్ ఛైర్మన్ పరమట చిట్టిబాబు మాట్లాడుతూ ఇటీవల చెక్ పోస్టులు తనిఖీ చేసినట్లు, అక్కడ జరుగుతున్న విషయాలను ఛైర్‌పర్సన, కమిటీ సభ్యులకు తెలియజేశారు. కార్యదర్శి సవరపు మోహనరావు మాట్లాడుతూ గత రెండు నెలల పన్ను వసూలు, ఖర్చులు వివరాలు కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన సందేహాలకు ఛైర్మన్, కార్యదర్శులు నివృత్తి చెశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.10 లక్షల మోసం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అటవీ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు తన నుంచి రూ.10 లక్షల వరకూ స్వాహా చేశారని రామచంద్రపురానికి చెందిన సింగిడి బేబీ శనివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం...చెల్లూరుకు చెందిన కత్తెర విజయ, యనమదల గ్రామానికి చెందిన ముమ్మిడివరపు చిన్నచోదరి, దువ్వాడపు వెంకట శివకుమారలు తనకు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి దఫదఫాలుగా రూ.10 లక్షలు తీసుకున్నారని అన్నారు. ఉద్యోగం పేరుతో తనను హైదరాబాదుకు తీసుకెళ్లారని వివరించారు. ఎంతకీ తనకు ఉద్యోగం ఇప్పించక పోవడంతో తన డబ్బులు ఇవ్వేయమని ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తున్నారని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల సెటిల్మెంట్ పేరుతో పిలిచి బెదిరించారన్నారు. వారివల్ల తనతోపాటు, నా కుటుంబానికి ప్రాణహాని ఉందన్నారు. దీనిపై విచారణ చేసి తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. పోలీసులు విచారణ చేస్తే బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు.

రౌడీ షీటర్ల బైండోవర్

ప్రజాశక్తి - జగ్గంపేట, గండేపల్లి

జగ్గంపేట మండలంలో 12 మంది రౌడీ షీటర్లపై శనివారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. స్థానిక పోలీసు స్టేషన్లో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎటువంటి గొడవలకు, భౌతిక దాడులకు పాల్పడరాదని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపర్చారు. సత్ప్రవర్తన కోసం వారిని ఆరు నెలలు బైండ్ ఓవర్ చేసినట్లు కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్ తెలిపారు. అలాగే గండేపల్లి మండలంలో గతంలో వివిధ కొట్లాటలకు దిగిన నలుగురిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీనివాస్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్ఐ యువి.శివనాగబాబు తెలిపారు. ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు బైండ్ ఓవర్ చేయటం జరిగిందన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - నల్లజర్ల

జైల్లో ఉన్నప్పుడు పరిచయాలతో బృందంగా ఏర్పడి పలు రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్‌కు చెందిన దొంగల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. కొవ్వూరు డిఎస్‌పి డి.దేవకుమార్ శనివారం సమావేశంలోవెల్లడించిన వివరాలివి. గత సెప్టెంబర్ 24న నల్లజర్లలో నక్కా వారి వీధిలో ఒక ఇంటి తలుపులు బద్దల కొట్టి ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలిని కొట్టి బెదిరించి ఆమె శరీరంపై ఉన్న బంగారు వస్తువులను బలవంతంగా లాక్కున్నారు. బయట ఉన్న ఒక బైకును అపహరించి వెళ్లిపోయారు. దీనిపై డిఎస్‌పి దేవకుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక టీములు ఏర్పాటు చేవారు. శుక్రవారం ప్రకాశరావు పాలెం వెళ్లే రోడ్డులో పోలవరం కాలువ గట్టు దగ్గర అనుమానాస్పదంగా సంచరిస్తున్న నెల్లూరుకు చెందిన షేక్ పకృద్దీన్, మధ్యప్రదేశ్‌కు చెందిన మరో ఐదుగురిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. పకద్దీన్ చోరీలకు అనువుగా ఇళ్ల ఇళ్లు, షాపులను గుర్తించి మధ్యప్రదేశ్ గ్యాంగును పిలిపించి చోరీలు చేయిస్తున్నట్టు డిఎస్‌పి వెల్లడించారు. వీరి వద్ద నుంచి నగదు, అపహరించిన బైకులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

సారా బట్టీపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గోకవరం

తిరుమలాయపాలెం గ్రామ శివారు, కాలువ గట్టుపై సారా కాస్తున్నట్టు అందిన సమాచారం మేరకు పోలీసులు శనివారం సారా బట్టీపై దాడి చేశారు. అదే గ్రామానికి చెందిన బోయిడి వీరబాబును అరెస్టు చేసి, 50 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి సిద్ధం చేసిన 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్టు ఎస్ఐ వివిఎన్‌వి.పవన్ కుమార్ తెలిపారు. అనంతరం అతనిని రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం కోర్టుకు తరలించినట్టు తెలిపారు.

నానాజీని ఆహ్వానిస్తున్న లయన్ జివి.రావు

మోడరన్ హ్యుమానిటీ క్లబ్ 41వ చైర్మన్‌గా నానాజీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో మోడరన్ హ్యుమానిటీ క్లబ్ ప్రారంభించనున్నారు. ఈ ఆవిష్కరణలో భాగంగా శనివారం కాకినాడకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కృష్ణా ఎంపోరియం అధినేత నానాజీని హ్యుమానిటీ క్లబ్ యూనిట్ 41వ చైర్మన్‌గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావు ప్రతిపాదనకు నానాజీ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జివి.రావు తెలియజేశారు 'ఆకలి లేని సమాజం' అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమానికి మోడరన్ శ్రేయోభిలాషుల నుంచి విశేష స్పందన వస్తుందని జివి.రావు ఈ సందర్భంగా వివరించారు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని 25 గ్రామపంచాయతీలలో సఫాయి వృత్తిలో వున్న నిరుద్యోగ యువతకు ఎన్ఎఫ్‌కెఎఫ్‌డిసి పథకంలో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను సబ్సిడీపై మంజూరు చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అధికారి పద్మజ్యోతి శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలను సెల్ నెం.6281817023లో సంప్రదించాలని తెలిపారు.

కొండ దిగని కూరగాయలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కార్తీక మాసం చివరిలోనూ కూరగాయల ధరలు కొండ దిగనంటున్నాయి. నెల రోజులుగా కూరగాయల ధరలు ఆకాశాన్ని ఒంటుతున్న విషయం విదితమే. టమోటా రూ.50 చొప్పున, కిలో మిర్చి రూ.80 చొప్పున కొనుగోలుదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.80 మార్కు దిగనంటున్నాయి. ఉల్లి ధరలు కేజీ రూ.50కి చేరాయి. టమోటా, ఉల్లిపాయలు ఈ రెండింటిలో ఏది ధర పెరిగినా వంట గదిలో రోజు గడవటం కష్టమే. అటువంటి ఈ ధరలు నెల రోజులుగా ఆకాశాన్నంటుంటే సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. ఇక ఇతర కూరగాయలు సైతం కిలో రూ.50 పైమాటే. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు నింగిని తాకుతున్నాయి. మరోవైపు గుడ్డు ధరలు సైతం కూరగాయల ధరలతో పోటీ పడుతున్నాయి. రిటైల్ ధర ఒక్కటికి రూ.8 చేరింది. దీంతో కొనుగోలుదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అదే విధంగా పప్పుల ధరలు సైతం నింగిని తాకుతున్నాయి. ఇంకోవైపు నూనెల ధరలు పోటీ పడుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ధరలు నియంత్రణకు చర్యలు చేపట్టకపోతే ప్రజాగ్రహానికి గురికాకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రహసనంలా ధాన్యం కొనుగోలు

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రహసనంలా మారింది. ప్రతి సీజన్‌లోనూ పాలనా యంత్రాంగం చిత్తశుద్ధి లోపించి రైతులను నట్టేట ముంచుతోంది. ఈ ఏడాదీ నత్తనడక కొనుగోలు జరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇప్పటి వరకూ 45 శాతం కోతలు పూర్తయినా ప్రభుత్వం కొనుగోలు లక్ష్యానికి పొంతనే లేదు. మరోవైపు మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా గాలిలో తేమశాతం పెరిగింది. దీంతో ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాల్లో తేమ శాతం నిబంధనలు ప్రధాన అడ్డంకిగా మారినట్లు రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో 75 కేజీల బస్తాకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ. 1630 కాగా రూ.1300 నుంచి రూ.1500 చొప్పున దళారులకు విక్రయిస్తున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు అధికంగా ఉన్నప్పటికీ రైతులకు మద్దతు ధర లభించడంలేదు.

పెరుగుతున్న చలి పులి

రోజు రోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుంచి 22 డిగ్రీల సెల్సియస్ మధ్యలో నమోదవుతోంది. 15 రోజుల క్రితం కనిష్ట ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల వరకు ఉండగా, వారం రోజుల్లో గణనీయంగా పడిపోయాయి. మరో వైపు ఉదయం వేళల్లో పొగ మంచు కమ్మేస్తోంది. దీంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా నవంబరు మొదటి వారం నుంచే చలి పెరుగుతుంది. గడిచిన నెల రోజులుగా క్రమ క్రమంగా తీవ్రత పెరిగింది. సాయంత్రం వేళల్లో చలిగాలులు తీవ్రత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో శ్వాసకోస వ్యాధిగ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగడంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో ఒపిల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

ఉద్యోగ కార్మిక సంఘాలు భగ్గు



కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్లపై ఉద్యోగ, కార్మిక సంఘాలు భగ్గుమన్నాయి. ఉద్యోగ, కార్మిక సంఘాలు దశాబ్దాల కాలం నిర్వహించిన పోరాటాల నేపథ్యంలో అనేక కార్మిక చట్టాలను రూపొందించిన విషయం విదితమే. అయితే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బహుళ జాతి సంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా ఈ చట్టాలను రూపొందించేందుకు కార్యాచరణ చేపట్టింది. దీనికి వ్యతిరేకంగా కార్మికులు నిరసనలు, సమ్మెల ద్వారా అనేకసార్లు ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కార్మిక చట్టాలను లేబర్‌కోడ్‌లుగా బిజెపి ప్రభుత్వం మార్పు చేసింది. ఈ చర్యలకు వ్యతిరేకంగా వారంతంలో నిర్వహించిన ఆందోళనలలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు.

'గోడి'లో హీరో శ్రీవిష్ణు సందడి

ప్రజాశక్తి - అమలాపురం

శ్రీవిష్ణుతో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు

సినీ హీరో శ్రీవిష్ణు అల్లవరం మండలం గోడి గ్రామంలో శనివారం సందడి చేశారు. గోడి గ్రామానికి చెందిన రుద్రరాజు కృష్ణంరాజు, రేణుక దంపతుల కుమారుడు అయిన శ్రీవిష్ణు తెలుగు చిత్ర పరిశ్రమలో అనేక సినిమాల్లో హీరో పాత్రలు పోషించారు. శ్రీవిష్ణు నటించిన బ్రోచేవారెవరురా, సామజవరగమన, ఓం భీం భుష్.. చిత్రాలు ప్రేక్షకాదరణ పొంది మంచి గుర్తింపును తీసుకువచ్చాయి. స్వగ్రామం విచ్చేసిన శ్రీవిష్ణుకు కుటుంబీకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. హీరో శ్రీవిష్ణును రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. గోడి గ్రామానికి చెందిన యువకునిగా శ్రీవిష్ణు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకున్నారని అన్నారు. ఎటువంటి సినిమా నేపథ్యం లేకపోయినా హీరోగా ఎదిగిన శ్రీవిష్ణుకు అభినందనలు తెలిపారు. బంధు వుల ఇంట్లో జరగనున్న శుభకార్యక్రమానికి హాజరైన శ్రీవిష్ణు ముమ్మిడివరం నియోజకవర్గంలోకూడా సందడి చేశారు.

గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ జిన్నూరి వెంకటేశ్వరరావు

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గ్రామాల్లో జాబ్ కార్డుల ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు కోరారు. నంగవరం సచివాలయంలో శనివారం ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ చేటకాయల బాలయోగి అధ్యక్షతన ఉపాధి కూలీలతో గ్రామసభ నిర్వహించారు. కూలీల జాబ్ కార్డుల పరిశీలన, చనిపోయిన కూలీల జాబ్ కార్డ్ ల తొలగింపు తదితర వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ గుర్లింక చిన్న, పంచాయతీ కార్యదర్శి పివివిపిడి శ్రీమహాలక్ష్మి పాల్గొన్నారు.

నేడు మెడికల్ కళాశాలల పరిరక్షణకు పోరాటం

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఆదివారం అమలాపురంలో ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరసన కార్యక్రమం అనంతరం కామనగరువు మెడికల్ కళాశాల సందర్శన యుటిఎఫ్ హోమ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజా వైద్య వ్యవస్థ పరిరక్షణకై కోనసీమ జిల్లాలో మెడికల్ కాలేజీ ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రయివేటీకరణ వలన కలిగే నష్టాలు ప్రజా వైద్య వ్యవస్థను పరిరక్షించుకోవడానికి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నారని కమిటీ తెలిపింది.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎంఎల్ఎ దేవవరప్రసాద్

26న డిప్యూటీ సిఎం పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎంఎల్ఎ

ప్రజాశక్తి - రాజోలు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈనెల 26న రాజోలు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శనివారం కలెక్టర్ మహేష్ కుమార్, రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ తో కలిసి మలికిపురం మండలంలోని కేశనపల్లి గ్రామం లో హెలిప్యాడ్, దెబ్బతిన్న కొబ్బరి తోటలు, రైతుల సమావేశ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం రాజోలు మండలం శివకోటి గ్రామంలో జరిగే పల్లెపండుగ 2.0 సభ స్థల పరిశీలన చేశారు. అనంతరం మంగెన గంగయ్య తెలగ కళ్యాణ మండపంలో కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో జెసి టి.నిశాంతి, ఎస్‌పి రాహుల్ మీనా, అమలాపురం ఆర్‌డిఒ మాధవి, డిఎస్‌పి మురళీ మోహన్, రాజోలు సిఐ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ పర్యటన విజయవంతం చేయాలి: ఎంఎల్ఎ దేవవరప్రసాద్

రాజోలు నియోజకవర్గంలో ఈ నెల 26న డిప్యూటి సిఎం కె.పవన్ కల్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పవన్ కల్యాణ్ రావడం ఇదే తొలిసారి అన్నారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గని పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

ఎంఎల్ఎ బండారుతో ఎపిఎన్‌జిజిఒ రావులపాలెం తాలూకా యూనిట్ కార్యవర్గం

ఎంఎల్ఎను కలిసిన నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - కొత్తపేట

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ ఎపి ఎన్‌జిజిఒలు కొత్తపేట (రావులపాలెం) తాలుకా యూనిట్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈసందర్భంగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావును మర్యాదపూర్వకంగా కలసి నూతన అధ్యక్షులు ఏపుగంటి సురేష్(ఖజానా శాఖ) యూనిట్ కార్యవర్గంను పరిచయం చేశారు. ఈ సందర్భంగా శిథిలావస్థలో ఉన్న ఎపి ఎన్‌జిజిఒ ఎస్ భవనం స్థానంలో కొత్త భవన నిర్మాణంనకు నిధులు సమకూర్చాలని ఎంఎల్ఎకు విన్నవించారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో నూతన అధ్యక్షులు ఏపుగంటి సురేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం. వెంకటరత్నం, వైస్ ప్రెసిడెంట్స్ జి.మొహిద్దీఖాన్, పి.దుర్గారావు, జి.సాయి హను నాగ్, ఎస్.కృష్ణమూర్తి (రావులపాడు డబ్ల్యూఎ), ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.కృష్ణమూర్తి (పి.గన్నవరం వెటర్నరీ ఎస్ఎ), జాయింట్ సెక్రటరీస్ కె.చంద్రశేఖర్ (రావులపాలెం తహశీల్దార్ కార్యాలయం ఎస్ఎ), టి.అబ్బులు (వసంత వాడ విఆర్ఒ), జె.జయప్రకాష్ (కొత్తపేట సచివాలయల పిఎస్ గ్రేడ్–5), జి.హనుమంత రావు, పి. మంగాయమ్మ (వానపల్లి పిహెహెచ్‌సి ఎంపిహెచ్ఎ), ట్రెజరర్ బి.చంద్రశేఖర్, తాలూకా యూనిట్ మాజీ అధ్యక్షులు కొవ్వూరి ప్రభాకరరెడ్డి, మెటూరి రామారావు, జిల్లా సభ్యుడు జె.మల్లికార్జున్ ఉన్నారు.

నేడు సత్యసాయి శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలి

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర పండుగగా పుట్టపర్తి సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించాలని ఆదేశించి నట్లు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ శనివారకొక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 23న ఆదివారం సత్య సాయి బాబా జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తం గా అన్ని నియోజకవర్గాల కేంద్రాలు సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలు నిర్వహించాలన్నారు.

అన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

.జిల్లాలో ప్రముఖ ఆలయాల్లో నిత్యాన్నదానానికి పలువురు దాతలు శనివారం విరాళాలు అందజేశారు. వివరాలు ఇవి..

ఆత్రేయపురం: ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వార్ల ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు శనివారం శ్రీకాకుళానికి చెందిన. వై.భరత్ కుమార్, సంధ్యారాణి దంపతులు రూ.10,116 విరాళంగా ఇచ్చారు. అలాగే ఆలయ అభివద్ధికి భీమవరం చెందిన కంచి రాజు వెంకట సందీప్ రూ.12,500 ఆలయ ఇఒ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తికి అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి శేష వస్త్రాలను అందజేశారు. **అయినవిల్లి :** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని శనివారం రాజమహేంద్రవరానికి చెందిన అక్కిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ కుటుంబ సమేతంగా దర్శించికుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.10వేలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటమును బహూకరించారు.

బాల బాలాజీ ఆదాయం రూ.3.47 లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానమునకు శనివారం వివిధ విభాగాల ద్వారా రూ.3,47,192 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10వేలు విరాళం రాగా, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ. 84,074 ఆదాయం సమకూరిందన్నారు 5,500 మంది భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకోగా మూడు వేలమంది అన్నప్రసాదము స్వీకరించారన్నారు.

నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయిన మహిళ

క్షేమంగా స్వదేశానికి రప్పించిన అధికారులు

ప్రజాశక్తి అమలాపురం

నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయి దుబాయ్ వెళ్లిన మహిళను క్షేమంగా స్వదేశానికి తిరిగి అధికారులు తీసుకవచ్చారు. శనివారం కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కేంద్రం అధికారులు తెలిపిన వివరాలు ఇవి.. స్థానికంగా సరైన ఉపాధి అవకాశాలు లభించక కుటుంబాలను పోషించు దలుచుకునేవారు విదేశాలకు వెళ్లి స్థిరపడాలని ఆలోచనతో ఇరుగుపొరుగు వారి సలహా మేరకు దుబాయ్ వెళ్లాలని ఉప్పలగుప్తం మండలం పెదగాడవిల్లికి చెందిన ఎం.మంగాదేవి నిర్ణయించుకుందన్నారు.. ఈ క్రమంలో ఆమె ఒక నకిలీ ఏజెంట్ చెప్పిన మాటలతో మోసపోయి ఈ ఏడాది మే నెలలో 11న దుబాయ్ వెళ్లిందన్నారు. అక్కడ 3 నెలల 15 రోజులు ఒక ఇంటిలో పనికి కుదిర్చారన్నారు. అయితే ఆ ఇంటి యజమాని చాలా ఇబ్బంది పెడుతున్నారని ఏజెంట్ దృష్టికి ఆమె తీసుకు వచ్చిందన్నారు. అయితే ఏజెంట్ ఆ ఇంటికి, ఈ ఇంటికి అని చాలా ఇబ్బందులు పెట్టారని, చాలా రోజులు హవాలా ఆఫీస్‌లోనే భోజనం కూడా పెట్టేవారు కాదన్నారు. ఈ క్రమంలో అనారోగ్య సమస్యలకు మంగాదేవి గురైందన్నారు. ఈ విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కేంద్రానికి తెలియజేశారన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కెసిఎం సిబ్బంది బాధితురాలితో సంబంధిత ఏజెంట్‌తో సంప్రదింపులు జరిపి మంగాదేవిని క్షేమంగా ఇండియాకు చేర్చారని నోడల్ అధికారి కె.మాధవి, మేనేజర్ జి.రమేష్ తెలిపారు.

మాజీ సొసైటీ చైర్మన్ బుజ్జికి మాతృ వియోగం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెదపళ్లకు చెందిన వైసిపికి సీనియర్ నేత, మాజీ సొసైటీ చైర్మన్ నెక్కంటి వెంకట్రాయుడు (బుజ్జి)కి మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి రామసీత కమల (84) శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి నెక్కంటి నివాసానికి వెళ్లారు. రామసీత కమల మృతదేహానికి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మాజీ సొసైటీ చైర్మన్ బుజ్జికి పలువురు నేతలు, ప్రజాప్రతినిధులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

ప్రజాశక్తి - అయినవిల్లి

ముక్తేశ్వరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్ లో విద్యార్థులే పాఠశాల విద్యార్థి నాయకున్ని ఓటు వేసి ఎన్నుకున్నారు. విద్యార్థులచే నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ, ప్రచారం ,గుర్తుల కేటాయింపు, పోలింగ్ సిబ్బంది నియామకం వారి విధులు బాధ్యతలు గురించి తెలియజేసి విద్యార్థులందరూ ఓటింగ్ లో పాల్గొన్నారు. కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారిగా ఎంఇఒ పెచ్చెట్టి శ్రీనివాసు, పరిశీలకులుగా హెచ్ఎం నిమ్మకాయల గణేశ్వరరావు వ్యవహరించారు. విద్యార్థులు క్యూలైన్లో నిలబడి ఓట్లను వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాకొత్తపేట డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి పి.రామలక్ష్మమూర్తి హాజరై విద్యార్థి మాక్ పోలింగ్ నిర్వహించిన తీరును పరిశీలించి అభినందలు తెలియజేశారు. గైడ్ టీచర్‌గా గుబ్బల సాయి శ్రీనివాస్, నెల్లిమెరి గ్రేస్ పరిశీలకులుగా వ్యవహరించారు.

మాక్ అసెంబ్లీకి విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

నల్లూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని పిల్లి కళ్యాణి మాక్ అసెంబ్లీకి ఎంపికయింది. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న అమరావతిలోని శాసనసభలో జరిగే మాక్ అసెంబ్లీ సమావేశాలకు ఆమె హాజరు కానుంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో మండపేట నియోజకవర్గం నుంచి తమ పాఠశాల బాలిక కళ్యాణి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం చంద్రు రామలక్ష్మి శనివారంతెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణిని, గైడ్ టీచర్ సూర్యనారాయణను ప్రధానోపాధ్యాయిని రామలక్ష్మి, ఎంఇఒలు తాతారావు, విజయ్ కుమార్‌లు అభినందించారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని సిఐ పి.విజయశంకర్ అన్నారు. శనివారం మండలంలోని దివిలి గ్రామంలోని బిఎస్ఆర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ మొయిళ్ళ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మొయిళ్ల నూకరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బచ్చు పాఠశాలలో నో బ్యాగ్ డే

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నైపుణ్యత, సృజనాత్మక ఉట్టి పడేలా డ్రాయింగ్, అల్లికలతో అందమైన వస్తువుల తయారీ, మైండ్ గేమ్ వంటివి నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE: KAKINADA
E.P. 16/2025 in O.S. 104/2023
Between:
కర్రి వెంకట మధుసూధన రెడ్డి ...పిటీషనర్/DHr
and
చిట్టా చక్రమ్మ
W/o.చిట్టా వెంకటరావు, వయస్సు 60 సం॥లు, డోర్.నెం.7-187, కొత్తపేట, గొల్లప్రోలు, గొల్లప్రోలు మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పూర్వం తూర్పు గోదావరి జిల్లా.
...రెస్పాండెంట్/JDr
శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పై డిక్రీ అమలు దావాలో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ అమలు జరిగియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది.19-12-2025వ**తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆరోజున **ఉదయం గం.10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
కె. లక్ష్మీనారాయణ, అడ్వకేట్
కాకినాడ. సెల్ : 95505 46466

IN THE COURT OF THE 6th ADDL.DIST.JUDGE.KAKINADA
E.P.No.35/2025 IN O.S.No.99/2009
Between:-
Lokareddi Padamavathi Rep.by GPA Holder, Bejawada, Seetharamaswamy **...D.Hr/Plaintiff**
And
Pilli Thrimurthula Satyanarayana, **...J.Dr./Defendant**
To.
Pilli Thrimurthula Satyanarayana, S/o.Subbanna, Aged 55yrs, Business, D.No.11-1-10, Prakasam Street, Ramaraopeta, Kakinada.
పై నెంబరు కేసులో మీ కెన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం **ది.04-12-2025 ఉదయం గం॥10.30ని॥లకు** వాయిదా వేసినారు. వాయిదాకు మీరు హాజరు కానిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియచేయడమైనది.
(By Order of the Hon'ble Court)
A.V.CH.S.S.Murthy
Smt. A.Satyavathi
A.Sidhvi Ramana Kashyap
Advocates
D.No.67-3-13/A,Ashok Nagar
Kakinada , Cell.9848338335

మహారాజశ్రీ జిల్లా కుటుంబ న్యాయస్థానము మరియు V అదనపు జిల్లా కోర్టు, విశాఖపట్నం వారి కోర్టులో
సదరు: **F.C.O.P. 818/2014**
జి. వెంకటలక్ష్మి వగైరాలు ...పిటీషనర్లు
మరియు
జి.వి.వి. సుబ్రహ్మణ్యం ...రెస్పాండెంటు
రెస్పాండెంటు:
గొల్లపల్లి వీర వెంకట సుబ్రహ్మణ్యం, S/o. లేటు జి. చిన్నారావు @ అచ్చారావు, జగ్గి చెరువు, 3వ లైను, రాజీవ్ గృహాలు వెనుక, పిఠాపురం-533450
నోటీసు
పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్లు మనోవర్తి కోరుతూ పై కోర్టులో మీపై పై నెంబరు గల కేసు దాఖలు చేయడమైనది. పై నెంబరు గల కేసులో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపి నను, మీరు నోటీసు తీసుకోకుండా కాలయాపన చేయుట వలన పైకోర్టువారు నోటీసు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు వేసియున్నారు. కావున మీరు **తేది. 12-12-2025**న స్వయంగాగానీ, మీ తరుపు వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో **ఉదయం 10.30 గం॥లకు** హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియజేసు కొనవలెను. లేనిపక్షంలో పైనెంబరు గల కేసు మీ పరోక్షంలో తీర్మాణించుతురని తెలియజేయడ మైనది.
V.V. RAVI PRASAD &
J.V. RAMA KRISHNA, Advocates
55-47-3/B, Narasimhanagar, Visakhapatnam.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా
Creditor I.P. No. 27/2025
Between:
M/s. Vaarahi Infra, a registered Partnership Firm No. 38/2024, represented by its Managing Partner, Yerramsetti Nallabbai, S/o. Seetha Ramulu (late), aged 49 years, having its office at 86-2-21/C5, KVNR Plaza, Sangeetha Venkata Reddy Street, J.N.Road, Rajamahendravaram
...Petitioner
AND
1) M/s. Aravindha Steels, represented by its Proprietor Penugonda Srinivas, S/o. Bapanayya, aged 46 years, having its office at D.No. 13-1-48, Venkatagiri-1, Hukumpeta, Rajamahendravaram
2) Penugonda Srinivas, S/o. Bapanayya, aged 46 years, Proprietor of M/s. Aravindha Steels, resident of D.No. 13-2-13, Kotilingalapeta, Rajamahendravaram
3) Sathi Buli Surya Srinivasa Reddy, S/o. Nagi Reddy, aged 46 years, resident of 6-44, Chintala Thota, Arthamuru, Mandapeta Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.
...1, 2, 3 Respondents
పై గ్రంధములో పిటీషనర్, 2వ రెస్పాండెంటు 3 రెస్పాండెంటు కు వ్రాసి ఇచ్చిన క్రయ దస్తావేజు నెం. 4321/2025, Dt. 26-06-2025, SRO, కడియం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన సదరు దస్తావేజు చెల్లదని మరియు 2వ రెస్పాండెంటును ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని పిటిషనర్ పై కోర్టులో గ్రంధము దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా పై గ్రంధములో ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 28-11-2025వ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనిచో కోర్టు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.
(By Order of Court)
ఎ.ఎల్.వి.కె.ఎల్.ప్రసాద్ (లక్ష్మణ్)
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
22-11-25 సెల్: 9848338421

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : కాకినాడ
I.A.361/2023, I.A.No.362/2023 in O.S.30/2023
Between:
మద్దుకూరి దేవివరలక్ష్మి ..పిటీషనర్ / ప్లైయిన్‌టిఫ్
మరియు
నెక్కంటి శ్రీనివాస్‌రావు, వగైరాలు
...రెస్పాండెంట్లు / డిఫెన్‌డెంట్లు
R_1/D_1 : నెక్కంటి శ్రీనివాస్‌రావు, S/o.వెంకట నారాయణ, డోర్.నెం.70-17-25/2f, ఫ్లాట్ నెం.62, కాపు కళ్యణ మండపం దగ్గర, ఆర్.ఆర్.నగర్ రోడ్ నెం.2, కాకినాడ.
R_2/D_2 : నెక్కంటి శ్రీలక్ష్మి, W/o. శ్రీనివాస్‌రావు, డోర్.నెం.70-17-25/2f, ఫ్లాట్ నెం.62, కాపుకళ్యణ మండపం దగ్గర, ఆర్.ఆర్.నగర్ రోడ్ నెం.2, కాకినాడ.
R_3/D_3 : తాళ్ళూరి (నెక్కంటి) దివ్య శైని, W/o. శ్రీకాంత్, సాయి కళ్యాన్సులిమ, ఫ్లాట్ నెం.801, E-బ్లాక్, రచనహల్లి, మెయిన్‌రోడ్, బెంగుళూరు పిన్-560045, కర్ణాటక స్టేట్.
పైన తెలిపిన I.A.No.361/2023 లో టెంపరరీ ఇంజక్షన్ పిటీషన్‌లోనూ, I.A.No. 362/2023 లో రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దావా దాఖలు చేయుటకు అనుమతి కోరుచున్న పిటీషన్‌లోనూ మరియు పై దావాలో మీరు రెస్పాండెంట్సు 1,2,3 / డిఫెన్‌డెంట్స్ 1,2,3 అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు మరియు సమన్లు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన పిటీషన్స్ మరియు దావా **ది.23-12-2025 తేదిన వాయిదా అయ్యివున్నది.** కావున పై తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం.10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై పిటీషన్స్ మరియు దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
కాకినాడ. #12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
ది.22-11-2025 Cell: 9848314081

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కాకినాడ
I.A.357/2024, O.S.887/2021
Between:
పినిశెట్టి రవికుమార్, వగైరా
..పిటీషనర్స్ / ప్లైయిన్‌టిఫ్స్
మరియు
నల్లమిల్లి ఈశ్వరరెడ్డి, వగైరాలు
...రెస్పాండెంట్లు / డిఫెన్‌డెంట్లు
R_3 : నల్లమిల్లి యశ్వంత్‌రెడ్డి,
S/o. వెంకట రామకృష్ణారెడ్డి, డోర్.నెం.13-225, లక్ష్మీ నరసపురం, గొల్లలమామిడాడ గ్రామం చివరలో, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.
పైన తెలిపిన I.A.No.357/2024 లో, మిమ్మల్ని పార్టీగా చేర్చమనే పిటీషన్ లో మీరు 3వ రెస్పాండెంట్ అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన పిటీషన్ **ది. 24-12-2025వ సం॥ తేదీన వాయిదా అయ్యివున్నది.** కావున పై తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల పైన తెలిపిన పిటీషన్ మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి,
కాకినాడ - 533001, Cell: 9848314081

IN THE COURT OF THE PRL.JR. CIVIL JUDGE. NIDADAVOLE
(In the court of the IV Addl.Jr.Civil Judge,Kakinada)
E.P.No. 14/2024 in O.S.No. 840/2022
Between:-
Nimmagadda Bala Murali Krishna **...D.Hr**
And
Muddana Jyothi Kiran **...J.Dr**
To
J.Dr. Muddanda Jyothi Kiran, W/o.Arun Kumar, aged 37yrs, Housewife, D.No.58-11-30/A, Bhupathivari Street, Valandhapeta, Jagannickpur, Kakinada
పై నెంబరు కేసులో మీ కెన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం **ది.12-12-2025** వాయిదా అయివున్నది. అట్లు మీరు హాజరు కానిచో, మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.
(By Oder on the Hon'ble Court)
A.V.C.H.S.S.MURTHY
ELURI GOPALA KRISHNA
Advocates, Kakinada, Kovvuru
Cell.9848338335